పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

● నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి

అద్దంకి: గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తెచ్చేలా పనిచేయాలన్నారు. మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా నియమితులైన మణికేశ్వరం గ్రామానికి చెందిన ఈదా శ్రీనివాసరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గునుపూడి రఘురామగుప్తాలు హనిమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జబ్బార్, పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు ఇన్‌చార్జి ఊడత్తు సురేశ్, వడ్లవల్లి ఆంజనేయులు, మోరసా సుబ్బారావు, పరిమి ప్రసాద్, మురహరి యాదవ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.


పానెం చిన హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న నాయకులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలం పీ.గుడిపాడు గ్రామానికి చెందిన కల్లం అంజిరెడ్డి, కొరిశపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గోలి రమణబాబు తండ్రి గోలి శ్రీనివాసులు దశదిన కర్మ శనివారం నిర్వహించారు. కార్యక్రమాలకు హనిమిరెడ్డి హాజరై వారి చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు ఉప్పుమాగులూరులో అనారోగ్యంతో బాధపడుతున్న జాగర్లమూడి వీరాంజనేయులు ఇంటికి వెళ్లి పరామర్శించారు.

మాజీ సొసైటీ ప్రెసిడెంట్‌కు పరామర్శ..

బల్లికురవ: అనారోగ్యంతో బాధపడుతున్న వల్లాపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు, పార్టీ మండల నాయకుడు మంచాల శ్రీనివాసరెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి పరామర్శించాడు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు దేవినేని కృష్ణబాబు, స్థానిక నేతలు మేడగం శ్రీనివాసరెడ్డి, అవిశెన కోటిరెడ్డి, పాళం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.


శ్రీనివాసరెడ్డిని పరామర్శిస్తున్న హనిమిరెడ్డి


గొలి శ్రీనివాసులుకు నివాళులర్పిస్తున్న హనిమిరెడ్డి

పోలీసులకు సమాచారం అందించాలి

చీరాల: సంక్రాంతి పండుగకు సెలవులకు వెళ్లేవారు ఆ ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు లేకపోతే ఆ వివరాలు ఒన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. అలానే ఇరుగుపొరుగు వారు కూడా గమనిస్తూ ఉండాలని, విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దని, ఏదైనా సమాచారం ఇవ్వాలని అనుకుంటే 100 కు డయల్ చేయాలని ప్రకటనలో కోరారు.